నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
బుధవారం 19 మార్చి 2025 : పేజీలు 8

### రామనూతపల్లిలో

# అరటి తోట దగ్ధం



**లింగాల, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం లింగాల మండల పరిధిలోని రామనూతపల్లిలో మంగళవారం సాయంత్రం విద్యుత్ సర్క్యూట్ వల్ల ప్రమాదవశాత్తు అరటి తోట కాలి బూడిదయింది, వివరాల్లోకి వెళితే ఒంటెద్దు వేణుగోపాల్ రెడ్డి అనే రైతు మంగళవారం సాయంత్రం పని నిమిత్తం తోటకి వెళ్లగా ఒక్కసారిగా తోట అంతా మంటలు

వార్త 3పేజీలో

### ముగ్గురాయి మైనింగ్ తవ్వకాల్లో

# కూలి మృతి

## పంచాయతీ పెట్టిన మైనింగ్ యాజమాన్యం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మండలంలోని కత్తులూరు గ్రామ సమీపంలో చేపట్టిన ముగ్గురాయి మైనింగ్ తవ్వకాల్లో చిట్టిబోయిన రామచంద్ర (57) అనే వ్యక్తి మృతి జరిగిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పులివెందులకు చెందిన టిడిపి పార్టీకి చెందిన వ్యక్తి వేంపల్లె మండలంలోని కత్తులూరు గ్రామ సమీపంలోని నందిపల్లి పోలాలలో ఇటివల ముగ్గురాయి మైనింగ్ తవ్వకాలు చేపట్టడం జరిగింది. దీంతో వేముల మండలం అమ్మయ్యగారిపల్లెకు చెందిన చిట్టిబోయిన రామచంద్రతో పాటు మరి కొందరు కూలీలు మైనింగ్ పనులు చేపట్టేందుకు కత్తులూరు గ్రామ సమీపంలోని ముగ్గురాయి మైనింగ్ వద్దకు వెళ్లారు. మైనింగ్ లోకి దిగి పనులు చేస్తుండగా మట్టి పెళ్ళలు ఉలికి పడుతుండడంతో కూలీలు పైకి రాగా లోపలినే ఉన్న చిట్టిబోయిన రామచంద్ర అనే వ్యక్తిపై మట్టి పడడంతో కూరుకు పోయాడు. దీంతో మట్టిలో కూరుకు పోయిన రామచంద్రకు ఊపిరి అడక మృతి చెందినట్లు తొటి కూలిలు తెలిపారు. విషయాన్ని మృతుడు బంధువులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి బంధువులు చేరుకొని మట్టిలో కూరుకుపోయిన మృతదేహాన్ని వెలికి తీశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సిఐ సురేష్ రెడ్డి కూడ ఘటన స్థలానికి చేరుకొని

మిగతా 2పేజీలో

### వాహనదారుల

# ఇబ్బందులు తిరినట్లే

## రూ 1.70 కోట్లతో వరద నివారణ పనులు
## వాగుల వద్ద రక్షణ గోడల నిర్మాణం

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** రహదారులు భవనాల పరిధిలోని వాగుల వద్ద రక్షణ గోడల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి గతంలో టంగుటూరు సమీపంలోని కుందూ నది వరదల వల్ల నది ఇరువైపులారోడ్డు కొట్టుకొని పోయి రాకపోకలకు ఇబ్బందిగా మారింది ప్రొద్దుటూరు ఆర్ అండ్‌బి అధికారులు అక్కడ తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు ఆర్ అండ్ బి అధికారులు

మిగతా 2పేజీలో





- బీసీ కార్పొరేషన్ ద్వారా కుల వృత్తులకు పనిముట్లు
- కార్యాచరణ సిద్ధం చేస్తున్న కూటమి ప్రభుత్వం
- ఆధునిక పనిముట్లపై కుల సంఘాలతో అభిప్రాయ సేకరణ
- ఇప్పటికే సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు పూర్తి చేసిన అధికారులు
- కడప జిల్లాకు రూ.79.78 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు

# ఆదరణ-3

## మళ్లీ మొదలు..

గత ప్రభుత్వంలో పూర్తిగా నిర్వీర్యమైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్లు కొత్త కళను సంతరించుకొన్నాయి. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వాటికి జవసత్వాలు నింపే ప్రయత్నం జరుగుతోంది. ప్రధానంగా బీసీ కార్పొరేషన్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. నిరుద్యోగ యువతతో పాటు మహిళలకు సబ్సిడీలు, బ్యాంకు రుణాలు అందించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఆ మేరకు జిల్లా యూనిటీగా రాష్ట్ర వ్యాప్తంగా కార్యాచరణను అధికారులు సిద్ధం చేసి ఇప్పటికే దరఖాస్తులు కూడా స్వీకరించారు.

గతంలో ఆగిపోయిన పథకాలతో పాటు చేతివృత్తులను మరింత ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఆదరణ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. కుల వృత్తుల వారికి ప్రొత్సహం అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. దీంతో బీసీ కార్పొరేషన్ నుంచి ఆదరణ-3కి సంబంధించి త్వరలోనే ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ మేరకు అన్ని బీసీ కులాలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. కుల వృత్తులకు అవసరమైన ఆధునిక యంత్రాలు, పనిముట్లపై వారి నుంచి ప్రభుత్వం ఫీడ్‌బ్యాక్ తీసుకోనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి ఆదరణ-3 అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కడప బ్యూరో - మేజర్ న్యూస్

### 20న బీసీ కులాలతో ప్రత్యేక భేటీ

కడప జిల్లాలోని బీసీ కులాలు కులవృత్తులు, చేతివృత్తుల కు చెందిన సంఘ నాయకులతో ఆదరణ -3 పథకం అమలుపై ఈనెల 20న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ జయసింహా ఒక ప్రకటనలో తెలిపారు. ఆదరణ క్రింద ఆయా కులాల వృత్తికి అవసరమైన ఆధునిక పనిముట్ల కొరకు సలహాలు సూచనలు ఇవ్వాలని అధికారులు కోరుతున్నారు. ఈ సమావేశానికి అన్ని కుల సంఘాల నేతలు, వృతి పనివారు హాజరు కావాలని వారు ఆహ్వానిస్తున్నారు.

2లో

## ముగ్గురాయి మైనింగ్ తవ్వకాల్లో కూలి మృతి

(మొదటి పేజీ తరువాయి)



జరిగిన సంఘటనపై కూలీలను అడిగి తెలుసుకున్నారు. మైనింగ్ మృతి చెందిన కూలికి నష్ట పరిహారం ఇవ్వాలని లేక పోతే ఇక్కడే మృతదేహాన్ని పూడ్చి పెట్టుతామని మృతున్ని బంధువులు చెప్పడంతో మైనింగ్ చేసే యాజమాన్యం పరిహరం ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో మృతదేహాన్ని మైనింగ్ వద్ద నుండి తీసుకెళ్లారు. మృతునికి భార్య గంగదేవితో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

### విచ్చలవిడిగా అక్రమ మైనింగ్ తవ్వకాలు

వేంపల్లె మండలంలో విచ్చల విడిగా అక్రమ మైనింగ్ తవ్వకాల్లో జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం ఏలాంటి చర్యలు చేపట్టక పోవడంతో పలువురు మృత్యువాత పడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మైనింగ్ పనులు జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఆక్రమ మైనింగ్ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొంటే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు అవకాశం ఉంది.

## సచివాలయ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా రాఘవేంద్ర



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వేంపల్లె మండల సచివాలయ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా రాఘవేంద్ర ఎన్నికైనారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ సభా భవనంలో వేంపల్లి మండలం సచివాలయ పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గ ఎన్నికను ఎంపిడిఓ కుళాయమ్మ, ఇఓపిఆర్డీ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. దీంతో అధ్యక్షుడిగా రాఘవేంద్ర, ఉపాధ్యక్షుడిగా వీరాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అలాగే మహిళా ఉపాధ్యక్షురాలిగా గౌరీ ,కోశాధికారిగా ఋషికేశ్వర, జనరల్ సెక్రటరీగా నసరయ్య, అదనపు సెక్రటరీగా మహేష్, గౌరవ సలహాదారులుగా లలిత, అనిల్ కుమార్, లక్షుమ్మయ్య, కార్యనిర్వాహక సభ్యులుగా నాగార్జున, వెంకట చరణ్ కుమార్, శ్రీలత, లలిత, వరప్రసాద్, కొండయ్యలు ఎన్నిక అయ్యారు. అనంతరం అధ్యక్షులుగా ఎన్నికైన రాఘవేంద్ర మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన కార్యదర్శులందరికి  అభినందనలు తెలిపారు. సమైక్యంగా ఉండి ప్రతి ఒక్కరికి సమన్యాయం చేయడమే తమ లక్ష్యం అన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు అనేక రకాల సర్వేల పేరుతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని కాబట్టి పని భారం తగ్గించాలని ఎంపిడిఓ కుళాయమ్మకు వినతిపత్రం అందజేశారు. కార్యవర్గ ఎన్నికలో గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇబ్బందులు తిరినట్లే

(మొదటి పేజీ తరువాయి)

ఎఫ్ డి ఆర్ నిధుల కింద ఇక్కడ పూర్తిస్థాయిలో వాగుల వద్ద రక్షణ గోడలుసిమెంట్ రోడ్డు బీటి రోడ్ల నిర్మాణ పనులకు రూ1.70 కోట్ల నిధులు మంజూరు చేసి టెండర్ ద్వారా గుత్తేదారునికి పనులు అప్పగించారు ఇప్పటికే సంబంధిత గుత్తేదారు నది ఇరువైపులా రెండువాగుల వద్ద రోడ్డు కొట్టుకుపోయిన ప్రాంతంలో పూర్తిస్థాయిలో ఇనుప కడ్డీలు సిమెంట్ కాంక్రీట్ తో రక్షణ గోడలు రిటర్నింగ్ వాల్స్ పనులు మొదలుపెట్టారు కడప- కర్నూల్ జాతీయ రహదారి నెంబర్ 40 కి అతి సమీపంలో ఈ రోడ్డు అనుసంధానంగా ఉంది ప్రతినిత్యం ప్రొద్దుటూరు పట్టణం నుండి మండల కేంద్రమైన రాజుపాళెం టంగుటూరు మీదుగా ఈ రహదారి గుండా వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి అంతేకాకుండా టంగుటూరు గ్రామ రైతుల పంట పొలాలు కుందూనది అవతల ఉన్నందువల్ల ఈ పనులు చేపట్టడం వల్ల ఎంతో ప్రయోజనకరంగా మారనుంది

# మళ్ళీ తెరపైకి.. ఆదరణ-3

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

వెనుకబడిన తరగతులకు వెన్ను దన్నుగా నిలిచేలా కూటమి ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆయా కులాల కార్పొరేషన్‌లకు జవసత్వాలు అందించేలా కార్యాచరణ అమలు చేస్తోంది. వారికి స్వయం ఉపాధి, సబ్సిడీ రుణాలను అందించే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. గత ప్రభుత్వం ఐదేళ్ళు నిర్వీర్యం చేసిన వివిధ చేతివృత్తులకు పునరుజ్జీవం కల్పించనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసే నాలుగు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 1.30 లక్షల మందికి లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టింది. అందులో కడప జిల్లాకు సంబంధించి రూ.79.78 కోట్లతో 5,036 ఉపాధి కల్పించేందుకు ప్రణాళిక రూపొందించారు. స్వయం ఉపాధి కల్పనలో మహిళలకు పెద్దపీట వేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేకించి మహిళలకు వివిధ అంశాల్లో శిక్షణనిచ్చి ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా చేయూత అందించనుంది. మొత్తంగా రాయితీ రూపేణానే ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ.1.038 కోట్లు వెచ్చించనున్నట్లు తెలుస్తోంది. దీనికి అదనంగా బ్యాంకు రుణాలు, జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంస్థ లబ్ధిదారుల వాటా కలిపితే రూ.1970 కోట్ల అవుతుందని బీసీ కార్పొరేషన్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే దీనికి ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించింది. ఈ కార్యాచరణ ప్రణాళికకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదించడంతో అధికారులు జిల్లాల వారీగా లబ్ధిదారుల ఎంపికను ప్రారంభించారు. బీసీ కులాల నుంచి రుణాలు పొందేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. దీనికి జిల్లా వ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. కార్పొరేషన్, మున్సిపాలిటీలు, మండలాల వారీగా బ్యాంకర్ల సహకారంతో స్వయం ఉపాధి రుణాలకు సంబంధించి ఇంటర్వ్యూలు కూడా ఇటీవల పూర్తయ్యాయి. గత ప్రభుత్వ హాయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్లన్ని పూర్తిగా నిర్వీర్యం అయ్యాయి. ఒక్క సబ్సిడీ రుణం కూడా ఇచ్చిన దాఖలాలు లేవు. ఆయా కార్పొరేషన్లకు కేటాయించాల్సిన నిధులను దారి మళ్లించి వివిధ పథకాలకు ప్రభుత్వం ఖర్చు చేస్తూ వచ్చింది. ఫలితంగా నిరుద్యోగులు తీవ్ర నిరాశాన్ని స్పృహలకు గురయ్యారు. జాతీయ బీసీ కమిషన్ నుంచి వచ్చే నిధులు కూడా పక్కదారి పట్టాయి. ట్రాక్టర్ వంటి సబ్సిడీ వాహనాలు ఒకటి అరా ఇచ్చిన వాటిని కూడా ఎమ్మెల్యేలు, ఇతర వైసీపీ నేతలు సిఫార్సు మేరకే అందించారు. బీసీ కా ర్పొంషన్ కింద కొంతమంది నేతలు బోగస్ లబ్ధిదారుల పేర్లతో విలువైన స్కార్పియో, ఇన్నోవా వంటి వాహనాలను పొంది దర్జాగా అనుభవిస్తున్నారు. నిరుద్యోగులకు మాత్రం ఒరిగింది శూన్యం. గత ఐదేళ్లు ఎటువంటి నిధులు కేటాయించకపోవడంతో కార్పొరేషన్ల వైపు నిరుద్యోగులు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. ఆయాకార్పొరేషన్‌లో పనిచేసే సిబ్బంది కూడా పని లేక గోళ్ళుగిల్లుకోవలసిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కార్పొరేషన్లకు కొత్త కళ వచ్చింది.

### ఆదరణ -3 కింద కులవృత్తులకు ప్రొత్సాహకం..

ఇప్పటికే సబ్సీడీ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం, ఇంటర్వ్యూల నిర్వహణ పూర్తయింది. అయితే గత టీడీపీ ప్రభుత్వంలో ఆదరణ పథకానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. బీసీ కులాలు ఆదరణ కింద లబ్దిపొందేందుకు తీవ్రంగా ప్రయత్నించే వారు. అయితే గత ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఫలితంగా బీసీ కులాలలోని చాలా మంది కుల వృత్తికి సైతం దూరమయ్యారు. ఆధునిక పనిముట్లు అందుబాటులో లేక కులవృత్తికి దూరమై ఇతర ఉపాధి అవకాశాలతో కాలం వెల్లదీస్తున్నారు. దీంతో ప్రభ్వుం మరో సారి కులవృత్తులను ప్రొత్సహించాలని సంకల్పించింది. ఒకవైపపు సేవల విభాగంలో సహకారం, వ్యవసాయ, పాడి పరిశ్రమాభివృద్ధి, చిన్నతరహా కుటీర పరిశ్రమలు, బిజినెస్ యూనిట్లు, మినీ డెయిరీ యూనిట్లు ఏర్పాటుకు సహకరిస్తూనే ప్రధానంగా చేతివృత్తులకు చేయూత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. గొర్రెలు, మేకల పెంపకం, వెదురు బుట్టల తయారీ, కుమ్మరి, వడ్రంగి, నాయీబ్రాహ్మణులు, రజకులు, వడ్డెర్లు, మత్స్య కారులు, చేనేత, స్వర్ణకారుల, వడ్రంగి కులాలకు చెందిన పనిముట్లను ఆదరణ-3 కింద అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకు సంబంధించి కార్యాచరణ రూపొందించి 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేయాలని సకంల్పించింది. దీనికి సంబంధించి ఆయా కులాల పెద్దలు, మేధావులతో అభిప్రాయ సేకరణకు శ్రీకారం చుట్టింది.

### 20న బీసీ కులాలతో ప్రత్యేక భేటీ

కడప జిల్లాలోని బీసీ కులాలు కులవృత్తులు, చేతివృత్తులకు చెందిన సంఘ నాయకులతో ఆదరణ -3 పథకం అమలుపై ఈనెల 20న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ జయసింహా ఒక ప్రకటనలో తెలిపారు. ఆదరణ క్రింద ఆయాకులాల వృత్తికి అవసరమైన ఆధునిక పనిముట్ల కొరకు సలహాలు సూచనలు ఇవ్వాలని అధికారులు కోరుతున్నారు. ప్రధానంగా నాయీబ్రాహ్మణులు, రజకులు, వడ్డెర, మత్స్యకారుల, చేనేత, స్వర్ణకారుల, వడ్రంగి, పాల వ్యాపారం, కల్లు గీత కార్మికుల, కుమ్మరి, మేదర, వాల్మీకి బోయ, కృష్ణ బలిజ పూసల, సగర ఉప్పర, శిల్పి పని చేసేవారు, కరెంటు పని చేసే కార్మికులు, ప్లంబింగ్ పని చేసేవారు.. మొదలగు బీసీ కులాలకు చెందిన వారు ఈ సమావేశానికి హాజరై వారి వృత్తికి కావలసిన ఆధునిక పనిముట్ల ఆవశ్యకతను తెలియజేయాలని బీసీ కార్పొరేషన్ అధికారులు కోరుతున్నారు. ఏదిఏ మైనప్పటికీ పూర్తిగా నిర్వీర్యమైపోయిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్లకు పూర్వవైభవం తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని చెప్పవచ్చు.

# నాటు సారా త్రాగటం మానేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని స్థానిక నగరిగుట్టలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నవోదయ 2.0 నాటు సారా నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. సారాపై ప్రజల్లో అవగాహన కలిగించి రాష్ట్రంలో నాటు సారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందని నాటు సారాయి అమ్మడం గాని తయారు చేయడం గాని రవాణా చేయుట, కలిగినవుండుట చట్టరీత్యా నేరమని ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి అన్నారు. అనంతరం పట్టణ సీఐ నరసింహులు మాట్లాడుతూ నాటు సారా తయారుచేసిన, అమ్మకం జరిపిన వారికి 8 సం?రాలు జైలు శిక్షతోపాటు రూ. 5 లక్షల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. నాటు సారా వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. నాటుసారాయి అపరిశుభ్రంగా, అశాస్త్రీయ నాటు పద్ధతిలో తయారు చేయడంవల్ల నాటు సారాయి నందు ఎక్కువ మోతాదులో విషపూరిత రసాయనాలు ఉండటం వలన, అనేక దుష్ప్రభావాలకు లోనవుతారని అన్నారు. నాటు సారా వల్ల కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అవడం, పౌష్టికాహార లోపం, పేదరికం, నిరక్షరాస్యత, నేర ప్రవృత్తి, అసాంఘిక కార్యకలాపాలు, డ్రగ్స్ తీసుకోవడం, యాక్సిడెంట్, చిన్న వయసులో మరణం సంభవించడం, ఆర్థికంగా సంపాదన వృధా, పిల్లల విద్యకు వ్యయం చేయలేకపోవడం, ఇలా తాగువారి ఆరోగ్యం క్రమంగా క్షీణించడంతో పాటు వారి కుటుంబాలు సామాజికంగా, ఆర్థికంగా దెబ్బతింటాయని అన్నారు. నాటు సారా మానేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్.జయరాజ్, ఎక్స్పెంజ్ సూపర్డెంట్ ఎస్.రవికుమార్, ఈ.ఎస్.టి.ఎస్. జి.విశ్వనాథ్ రెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ వెంకటసుబ్బారెడ్డి, అర్బన్ సీఐ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ రాముడు, కౌన్సిలర్ మల్లికార్జున, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిసి, ఎస్సీ, ఎస్టీలకు అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ గృహాలకు అదనపు ఆర్థిక సహాయం



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** అసంపూర్తిగా ఉన్న గృహనిర్మాల కోసం అదపుఆర్థిక సహాయం చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు మంజూరు చేసిందని బిసి, ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ. 35వేలు ఏప్రిల్ 20వ తేదీలోపు ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి అదనపు ఆర్థిక సహాయం చేస్తుందని మైదుకూరు ఎంపిడివో పేర్కొన్నారు. 2019 -24 మధ్య కాలములో ఇళ్ళు మంజూరు అయి అసంపూర్తిగా ఉన్న బిసి, ఎస్సీ మరియు ఎస్టీ లబ్ధిదారులకు అదనముగా ఆర్థిక సహాయము అందజేయునున్నట్లు రాష్ట్ర ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. మైదుకూరు మండలము నందు 135 ఇళ్ళు గుణాది దశలో 105, గోడల దశలో 39 ఇళ్ళు కాంక్రిటు పూర్తి అయిన దశల్లో ఉన్నాన్నాయన్నారు. లబ్దిదారులు అంరూ ప్రభుత్వము వారు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఏప్రిల్ 20లోపు ఇంటి నిర్మాణము పూర్తి చేసుకొనే లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వము అందిసున్నటువంటి అదనపు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని లబ్ధిదారులు ఉపయోగించుకోవాలని మైదుకూరు ఎంపిడివో కె.వి. శ్రీధర్ నాయుడు, హౌసింగ్ ఎ.ఇ. రాజేష్‌లు తెలిపారు.

## సాంఘిక సహాయ సంక్షేమ అధికారి వారి కార్యాలయంను జమ్మలమడుగు పట్టణంలో తిరిగి పునర్ ప్రారంభించాలని : సిపిఎం

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** పట్టణంలో గత ప్రభుత్వ హయాంలో జమ్మలమడుగులో ఉన్నటువంటి ఏ ఎస్ డబ్ల్యూ ఓ కార్యాలయాన్ని తొలగించి ప్రొద్దుటూరు పట్టణానికి సెంటర్ పాయింట్ గా ఏర్పాటు చేయడం జరిగింది అని సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఏసుదాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటినుంచి ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్ లో అనేక అరాచకాలు అగైత్యాలు జరుగుతున్న వార్డెన్లు వర్కర్లు పట్టించుకోలేదని తెలిపారు. అంతేకాకుండా ఎక్కువగా ఈ మధ్యకాలంలో ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థినీలు ఆత్మహత్య సంఘటనలు ఎక్కువ కావడం జరుగుతుంది దీనివలన ప్రొద్దుటూరులో ఉన్న ఎస్‌డబ్ల్యూఓ కార్యాలయాన్ని దూరంగా ఉండటం వలన హాస్టల్ ల పర్యవేక్షణ చేయడం అలసత్వం వహించడం జరిగింది అదే గతంలో ఇక్కడే ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం ఉంటే రెగ్యులర్ గా ఏ ఎస్ డబ్ల్యూఓ ఎస్సీ హాస్టల్లను సందర్శించి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు వర్కర్లకు వార్డెన్లకు విద్యార్థినిల పట్ల తగు సూచనలు అందేవని తెలిపారు అంతేకాకుండా ఎస్ డబ్ల్యూ ఓ కార్యాలయం ఇక్కడే ఉందని వారిలో కొంచెం భయం ఉండేదని తెలిపారు. అలాగే కడప జిల్లా ఇన్చార్జి బిసి వెల్ఫేర్ శాఖ మంత్రి సవిత బీసీ వెల్ఫేర్ ఆఫీసును తరలించకుండా బీసీ హాస్టల్ పైన దృష్టి పెట్టాలని తెలిపారు. కావున ఇక్కడ ఉన్నటువంటి ఎమ్మెల్యే చొరవ చూపి గత వైసిపి ప్రభుత్వం జమ్మలమడుగు నుంచి తరలించిన ఎస్‌డబ్ల్యూఓ కార్యాలయాన్ని తిరిగి జమ్మలమడుగు పట్టణంలో ఏర్పాటు చేయాలని డిమాండ్




చేశారు. ఈ కార్యాలయం ఇక్కడే ఉంటే ఎలాంటి సంఘటనలు, దుర్ఘటనలు జరగకుండా నిరంతరము హాస్టల్ పర్యవేక్షణలో ఎస్‌డబ్ల్యూఓ తిరుగుతూ ఉంటారని తెలిపారు. అంతేకాక హాస్టల్ లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి రాత్రి సమయంలో పోలీస్ పికెట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు.కావున రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టి ,బీసీ వెల్ఫేర్ సంక్షేమ హాస్టల్ పై దృష్టి సాధించాలని తెలిపారు.అన్ని హాస్టల్ లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యుడు ఏ.వినయ్ కుమార్,దాసరి విజయ్,నరేంద్రలు పాల్గొన్నారు.

## మడూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**చాపాడు, మేజర్‌న్యూస్ :** పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం చాపాడు మండల పరిధిలోని మడూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఈ.మ్యాగీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈ.మ్యాగీ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా భూ ఆధార్ కార్డుకు స్థానిక రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకొని తద్వారా అన్నదాత సుఖీభవ. పీఎం కిసాన్. మొదలగు పథకాలకు లబ్ధి పొందగలరని తెలిపారు. అనంతరము వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా ప్రస్తుతం నీటి పైపులు రెండు ఇంచులు, రెండున్నర ఇంచులు, మూడు ఇంచుల సైజులలో సబ్సిడీ ద్వారా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. త్వరలోనే వ్యవసాయ పరికరాల మందు పిచికారి స్ప్రేయర్లు సబ్సిడీల ద్వారా అందుబాటు లోకి వస్తాయని తెలిపారు. క్షేత్ర సందర్శనలో భాగంగా వరి పొలాన్ని సందర్శించి పంట ఆరోగ్యంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఏఏ లక్ష్మణ్, జడ్‌బిఎన్ఎఫ్ సిబ్బంది వెంకటేశ్వర రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## తిప్పనపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### వ్యవసాయ శాఖ ఏడి నాగరాజు



బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ మండలం, తిప్పనపల్లి రైతు సేవా కేంద్ర పరిధిలోని తిప్పనపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం విజయవంతం అయినదని వ్యవసాయ సహాయ సంచాలకులు ఏడి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమం బద్వేల్ మండల వ్యవసాయ అధికారి కె.చంద్రమోహన్ రెడ్డి, తిప్పనపల్లి రైతు సేవ కేంద్రం వ్యవసాయ సహాయకులు కోడూరు సందీప్ కుమార్, సర్పంచ్ బొంత గోపాల్ రెడ్డి గారు ఇతర గ్రామ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .365 రోజుల పంటల సాగు చినీ తోటలో అంతర పంటగా నువ్వులు, పశు గ్రాసం జొన్న ఇప్పటికే సాగు చేసి నూర్పిడి చేస్తున్న పెసర ఉత్పత్తులను పరిశీలించడం జరిగింది. తదుపరి గ్రామసభ నిర్వహించి రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ కింద 50% సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు ,సస్యరక్షణ పరికరాలు , ట్రాక్టర్ ఆధారిత పనిముట్లు,అదేవిధంగా వాటర్ క్యారింగ్ పైప్స్ వీటిపై చర్చించి రైతులను ఈ పరికరాలు, పనిముట్లు సద్వినియొగం చేసుకోవాల్సిందిగా కోరడం జరిగింది.అలాగే ప్రస్తుత రబీ వరి కోత అనంతరము వేసవిలో పెసర, మినుము, నువ్వులు, వేరుశనగ, ఆకుకూరలు, కూరగాయలు పీఎండీఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సొయింగ్)వంటి పంటలను సాగు చేసుకోవాల్సిందిగా వారు రైతులకు తెలిపారు..అనంతరం చింతల చెరువు పరిధిలోని బయనపల్లి లో నీ రైతు సేవా కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డ్సు పరిశీలించారు అనంతరం . ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి. ప్రకృతి వ్యవసాయ విధానాలను పిఎండిఎస్ ప్రీ మాన్సూన్ డ్రై సో యింగ్ 365 డేస్ గ్రీన్ కవర్ ,తర్వాత బోరుబావుల కింద వేసవిలో అనుకూల పంటల సాగు గురించి చర్చించడం జరిగింది. వ్యవసాయ యాంత్రికరణ పథకంపై వ్యవసాయ సిబ్బంది, రైతు సేవ కేంద్రం సహాయకులు స్థానిక ప్రజాప్రతినిదులు రైతులతో విస్తృత ప్రచారం కల్పించి వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడం జరిగింది . పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రతి మంగళ, బుధవారాల్లో నిర్వహించడం జరుగుతుందని రైతులతో ముఖాముఖి క్షేత్రస్థాయి పర్యటనలు చేసి వారికి అవసరమైనటువంటి సాంకేతిక సలహాలు సూచనలు వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు పీఎం కిసాన్ వంటి లబ్ధి పథకాలు వివరించి రైతులకు అవగాహన కల్పించడం ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంఅని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు సిబ్బంది రైతులు పాల్గొని అధికారులు చెప్పిన సూచనలు పాటిస్తామని అన్నారు.బద్వేలు గోపవరం మండలాల్లో ఎం.నాగరాజ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బద్వేల్ వారు విస్తృతంగా పర్యటించారు. ఈ కార్యక్రమ లో గోపవరం మండల బాధ్య వ్యవసాయ అధికారి బి.మాధురి వ్యవసాయ విస్తరణ అధికారులు ఓబయ్య,విజయ్ కుమార్ ,సుప్రియ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రత్యూష, ప్రశాంతి ,ఓబులేసు, అనసూయ, పొదిలి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## వల్లూరు యువకునికి జాతీయ స్థాయి గౌరవం

అవార్డు అందుకుంటున్న లేబాక నరసింహారెడ్డి



**వల్లూరు, మేజర్‌న్యూస్ :**వల్లూరు మండలం చిన్న నాగిరెడ్డి పల్లె లేబాక నరసింహారెడ్డి జాతీయ బుక్ ఆఫ్ రికార్డులో ప్రత్యేక స్థానం సాధించాడు. తెలంగాణ భాష సంస్కృతి శాఖ సౌజన్యంతో వెంకీ మ్యూజికల్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఈ నెల 16 హైదరాబాద్ లో 16 గంటలు పాటు సుమారు 10 భాషల్లో నిరంతరాయంగా పాటలు పాడే పోటీలు పాల్గొని విజేతగా నిలిచి జాతీయ బుక్ ఆఫ్ రికార్డ్ లో మరియు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డుల స్థానం దక్కించుకున్నాడు. ఈ అవార్డును సంస్థ అధినేత వెంకటేష్ చేతుల మీదుగా అందుకున్నాడు. దీనితో కుటుంబ సభ్యులు హర్షం వ్యర్థం చేశారు.

## చెత్త బండి క్రమం తప్పకుండా వస్తోందా?



చెన్నూరు మేజర్ న్యూస్ : ఇంటికి చెత్త బండి సక్రమంగా వస్తోందా..తడి పొడి చెత్త విడివిడిగా ఇస్తున్నారా అంటూ ఎంపిడిఓ కిరణ్ మొహన్ రావు, ఈఓపిఆర్డి సురేష్ బాబులు గుర్రంపాడు ప్రజలను అరాతిశారు.మండలంలోని గుర్రంపాడు గ్రామ పంచాయతీలో ఇంటి ఇంటికి చెత్త సేకరణలో భాగంగా మంగళవారం ఉదయం వారు పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తో కలిసి ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్త సేకరణను పరిశీలించి ప్రతి రోజు చెత్త బండి వచ్చి చెత్త తీసుకెళ్లుతున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.అంతేకాకుండా గ్రామంలో త్రాగునీటి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను విచారించారు. తాగునీరు సమస్యలు వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.అలాగే సచివాలయాన్ని పరిశీలించి సర్వేలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ సూచించారు.అలాగే ఉపాధి కూలీల పనిదినాలను గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం,స్థానిక నాయకుడు సుబ్బారెడ్డి,డిజిటల్ అసిస్టెంట్ గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపైనే బట్టల బస్తాలు




**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని కూరగాయల మార్కెట్ వీధిలో మణికంఠ కట్ పీస్, భగవాన్ కట్ పీస్,అర్చన డ్రెస్సెస్, పవన్ కట్ పీస్ సెంటర్ తదితర బట్టల దుకాణాల ఎదురుగా ఆయా దుకాణాల యజమానులు బట్టల బస్తాలను, ఘట్టాలను రోడ్డుకు అడ్డంగా రోడ్డుపైనే అన్లోడింగ్ చేసుకున్నారు. అంతేకాకుండా ఈసమయంలో ఆటోలలో సాయంత్రం వరకు అన్లోడింగ్ చేసుకుంటూనే ఉన్నారు. దీనివల్ల మార్కెట్ రహదారిలో ఇరు వైపులా వచ్చే వాహన దారులకు, ప్రజలకు స్కూటరిస్టులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ విషయంపై బట్టల దుకాణాలను ప్రశ్నిస్తే మా దుకాణాల ముందు మేము ఏమైనా చేస్తాం మీరు ఎవరు అని అడిగే అడిగేందుకు అని అడ్డగోలుగా సమాధానం ఇస్తున్నారు. ఏ అధికారికైనా చెప్పుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు.ఇది ఈరోజు సమస్య కాదు ప్రతి రోజు ఈ బట్టల దుకాణాల ముందు ట్రాఫిక్ సమస్య అన్లోడింగ్ సమస్య జరుగుతూనే ఉంది ఈ విషయంపై పోలీసు అధికారులు,మున్సిపల్ కమిషనర్ స్పందించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బట్టల దుకాణాల ముందు గంటల కొద్దీ ఆటోలు నిలిపి మూటల, బస్తాలను అన్లోడింగ్ చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




# స్వర్ణాంధ్ర 2047 గురించి సి.యం. మాట్లాడడం విడ్డూరం,హాస్యాస్పదం

## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**వేంపల్లె, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర 2047 గురించి ముఖ్య మంత్రి గారు,వికసిత భారత్ 2047 గురించి ప్రధాన మంత్రి గారు పదేపదే చెప్పడం విడ్డూరం, హాస్యాస్పదం. ఇది పిచ్చి తు గ్లక్ ఆలోచన. ఇద్దరూ ఫూల్స్ పారడై జ్‌లో, మూర్ఖుల స్వర్గలోకంలో విహరించి నట్లుంది. 2047 అంటే ఇంకా 22 సం వత్సరాలు. అప్పటికి ఎవరం వుంటామో, ఎవరం వుండమో తెలియదు. ఏ పార్టీ వుంటుందో, ఏ పార్టీ కాలగర్భంలో కలిసి పోతుందో తెలియదు. ప్రజలు అధికారం అప్పగించింది 2029 వరకు. కాబట్టి 2029 నాటికి ఏమి చేస్తారో చెబితే సమంజసంగా ఉంటుంది.ఇప్పటికైనా ప్రధాన మంత్రి,ముఖ్య మంత్రి నేల విడిచి సాము చేయడం మానుకుంటే మంచిది అని అన్నారు.



# ఖరీఫ్ యాక్షన్ ప్రణాళిక పై శిక్షణ





**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల ఐజీజీఏఏఎల్‌లో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఖరీఫ్ యాక్షన్ ప్లానింగ్ పై సిబ్బంది కి జిల్లా అధికారులు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ లో పి ఎం డి ఎస్ , మెట్ట భూములలో వర్షం రాక ముందే విత్తనాలు వేయడం కోసం విత్తన గుళికలు తయారు చేసే విధానంగురించి తెలియ జేయడం , లోకల్ రైతులు దగ్గర ఉన్న విత్తనాలు ను సీడ్ కిట్స్ తయారీ విధానం , మోడల్స్ వినూత్న పద్ధతి గురించి తెలియజేయడం జరిగింది , రైతు వారీగా ప్రణాళిక పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ ట్రైనింగ్ కి రాష్ట్ర స్థాయి అధికారి సురేష్ ,టి ఎల్ రమేష్ మరియు డి పి ఎం ప్రవీణ్ కుమార్, ఆడిసనల్ డి పి ఎం వసంత కుమారి మరియు ఎన్ ఎఫ్ ఏ లు,ఎం టి , ఇంటర్నల్ కమిటీ రిసోర్స్ పర్సన్స పాల్గొన్నారు

# విద్యుత్ ప్రమాదాలు సమిష్టి కృషితో నివారించవచ్చు

## విద్యుత్ శాఖ సూపరింటెడింగ్ ఇంజనీర్ ఎస్. రమణ

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** విద్యుత్ ప్రమాదాలను సమిష్టి కృషితో నివారించవచ్చునని విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఇంజనీర్ ఎస్ రమణ తెలిపారు మంగళవారం విద్యుత్ ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సును రాత్రి 7. 30 గంటలకు ప్రొజెక్టర్ ద్వారా కణలాపురం లోని.మునిసిపల్ ఆఫిసు ఎదురుగ షార్ట్ ఫిలిం వేసి ప్రజలలో సులభంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు విద్యుత్ ప్రమాదాల నివారణపై మీలో అవగాహన కలిగించుటకు మీ ఊర్లో మీ ముందు ఉన్నానరు. ఈ సమయంలో ఉద్యోగులము మీ వద్దకి వచ్చామంటే ఈ అంశం ఎంత ముఖ్యమైనదో ప్రతి ఒక్కరు గుర్తిస్తారని అనుకుంటున్నానారు. ఇక్కడికి వచ్చిన వారంతా శ్రద్ధగా వింటూ ఈ విషయాలను మీ సహచరులతో మరియు మరింత ఎక్కువ మందికి చేరవేసి విద్యుత్ ప్రమాదాలను అరికట్టాలని ఆయన పిలుపునిచ్చారు విద్యుత్ ప్రమాదల వల్ల కలిగే నష్టాలను మనం చూస్తూనే ఉన్నాం కానీ నివారించడంలో మాత్రం చాలా వెనుకబడి ఉన్నాం అన్నారు. ఎందుకంటే దీనికి ముఖ్య కారణం మన నిర్లక్ష్యం, దీనికి ఒక చిన్న ఉదాహరణ ఒక వైరులో కరెంటు ఉందని తెలుసు కానీ, అది ఏం చేస్తుందిలే అని దాన్ని పట్టుకుంటాం, పట్టుకున్న తర్వాత తెలుస్తుంది దాని నిజస్వరూపం కావున విద్యుత్తును ఎప్పుడు ఒక భూతం లాగానే చూడాలే తప్ప స్నేహపూర్వకంగా చూడకూడదనారు. ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయం అందరు , నీరు మరియు విద్యుత్ ఒక ప్రాణాంతక కలయిక. వీటి కలియుక వలన ప్రాణాంతకమైన ప్రమాదాలు సంభవిస్తాయి దీని నుండి బయటపడటం అసాధ్యం. విద్యుత్ ఉపకరణాలను నీటి నుండి దూరంగా ఉంచండి అని తెలిపారు మరియు తడి చేతులతో వాటిని ఎప్పుడూ ఉపయోగించవద్దనారు. స్టార్టర్ల వద్ద తేమ ఉండటం వలన అధికంగా రైతులకు ప్రాణాంతక విద్యుత్ ప్రమాదాలు పొలాలలోని స్టార్టర్ల వద్దనే జరుగుతున్నాయి వీటిని అరికట్టుటకు పొలాలలో స్టార్ట ర్ల వద్ద పొడిగా ఉండేటట్లు తగు ఏర్పాట్లు విధిగా చేసుకోవాలనారు. తద్వారా ప్రమాదాలు నివారించవచ్చు. విద్యుత్ ప్రమాదాల వలన తీవ్రమైన గాయాలు, ఆస్తి నష్టం మరియు ప్రాణనష్టానికి కూడా దారితీయవచ్చు అన్నారు ఈ సంఘటనలను నివారించడానికి మన భద్రత మరియు మన చుట్టూ ఉన్నవారి భద్రత కొరకు మనం



ముందస్తు చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. అన్నారు దెబ్బతిన్న వైరింగ్, పాడైపోయిన పరికరాలు మరియు విద్యుత్ భద్రతపై అవగాహన లేకపోవడం వంటి ముఖ్య కారణాలవల్ల విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తాన్నాయని ఆయన తెలిపారు. విద్యుత్ సంస్థాపనలు మరియు మరమ్మత్తులు అర్హత కలిగిన నిపుణులచే మాత్రమే చేయించుకోవాలనారు. మీకు శిక్షణ లేకపోతే విద్యుత్ సమస్యలను మీరే పరిష్కరించడానికి ప్రయత్నించవద్దు. ట్రాన్సఫార్మర్లు మరియు లైన్ల సమస్యలు మా సిబ్బందికి లేదా అధికారులకు తెలియ చేసి వారి ద్వారా మాత్రమే పరిష్కరించుకొని ప్రమాదాలను అరిక ట్టాలని విజ్ఞప్తి చేస్తున్నానారు. భద్రతా నివారణ చర్యలు పాటించే ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు అర్థం చేసుకుంటే విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చునారు విద్యుత్‌తో వ్యవహరించేటప్పుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా మరియు బాధ్యతాయుతంగా ఉండాలనారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి సమిష్టి కృషి అవసరం. భద్రతా మార్గదర్శకాలను పాటించడం, క్రమం తప్పకుండా ఉపకరణాలు నిర్వహణ నిర్వహించడం మరియు భద్రత పై అవగాహనను వ్యాప్తి చేయడం ద్వారా, మనకు మరియు మన ప్రియమైనవారికి సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించవచ్చునారు ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ రెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ అసిస్టెంట్ ఇంజనీర్ చాంద్ భాష విద్యుత్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 307 మంది పక్కాగృహాల లబ్ధిదారులకు అదనపు సహాయం

## ఎంపీడీవో రమణారెడ్డి

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పక్కా గృహాలను మధ్యలో నిలిపివేసిన 307 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు సహాయం అందిస్తుందని పోరుమామిళ్ల ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. పోరుమామిళ్ల మండలంలోని 15 పంచాయతీల పరిధిలో 151 మంది బీసీలు, 151 మంది ఎస్సీలు, ఐదు మంది ఎస్టీలు ఉన్నారని తెలిపారు బీసీ, ఎస్సీలకు 50 వేల రూపాయలు, ఎస్టీల కు 75 వేల రూపాయలు వంతున అదనపు సహాయం అందిస్తున్నట్లు తెలిపా రు. అత్యధికంగా పోరుమామిళ్ల పంచాయతీలో 107 మంది, రంగసముద్రం పంచాయతీలో 74 మంది, మిగతా పంచాయతీలలో 126 మంది ఉన్నారని వీరంతా త్వరితగతిన ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని ఆయన కోరారు.

# అరటి తోట దగ్ధం

(మొదటి పేజీ తరువాయి)

చెలరేగడంతో, అప్రమత్తమైన వేణుగోపాల్ రెడ్డి, చుట్టుపక్కల రైతులకు సమాచారం ఇవ్వగా వెంటనే మంటలను అదుపు చేశారు, రైతు మాట్లాడుతూ సుమారు రెండు లక్షల పైగా నష్టం జరిగిందని రైతు తెలిపారు, విద్యుత్ తీగలు తోట మీదుగా వెళ్లడం వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగి ప్రమాదం జరిగిందని రైతు బాధను వ్యక్తం చేశారు,

# మహిళలకి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ సద్వినియోగంచేసుకోండి..!

## కుట్టు మిషన్ శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం
## మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి




బద్వేల్ మేజర్ న్యూస్. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మహిళల అభివృద్ధి కోసం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకుబి. ఉచిత కుట్టు మిషన్ శిక్షణశిబిరాన్ని మహిళలు బిసి, కాపు (కాపు, తెలగ, బలిజ, ఒంటరి), ఇ.బి.సి, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య క్షత్రియ మరియు బ్రాహ్మణ కులములకు చెందిన వారు శిక్షణా కార్యక్రమానికి దరఖాస్తులు చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. 2024-2026 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బి.సి. కార్పోరేషన్, కాపు కార్పోరేషన్, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ బ్రాహ్మణ కార్పోరేషన్లకు సంబంధించిన మహిళా లబ్దిదారులకు బి.సి. కార్పోరేషన్, కడప వారి ద్వారా కుట్టు మిషన్ శిక్షణ కొరకు దరఖాస్తు, పేరును ఆన్లైన్లో నమోదు చేసుకొనుటకు తేది. 22.03.2025 వరకు మీ సచివాలయం నందు వెల్ఫేర్ సెక్రటరీనీ సంప్రదించవలెను. ఎంపిక కాబడిన లబ్దిదారులకు శిక్షణ అనంతరం 75% పైగా హాజరు కలిగిన వారికి సర్టిఫికేట్ మరియు ఉచితముగా కుట్టు మిషన్ అందజేయబడును ఆయన తెలిపారు. దరఖాస్తు కావలసిన అర్హతలు:18 నుండి 50 సం,ల మధ్య వయసు గల వారు అర్హులు. తెల్ల రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రములు మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగా కలిగియుండ వలెను. ఒక కుటుంబము యొక్క తెల్ల రేషన్ కార్డు నందు ఒక్కరు మాత్రమే లబ్ది పొందుటకు అర్హులు.శిక్షణ కొరకు నమోదు చేసుకొనేటప్పుడు ఈ దిగువ తెలిపిన కాల వ్యవధిలో ఏదైనా ఒక సమయమును లబ్దిదారు ఎంపిక చేసుకొనవచ్చును ఆయన తెలిపారు. 45 రోజులు - అనగా రోజుకు 8 గంటల శిక్షణ ఇస్తారని 60 రోజులు - అనగా రోజుకు 6 గంటల శిక్షణ మరియు 90 రోజులు-అనగా రోజుకు 4 గంటల శిక్షణకు పాల్గొన వలసింది ఉంటుందని ఆయన తెలిపారుపై తెలిపిన విధంగా అర్హతలున్న వారు http://apobmms.apcfss.in వెబ్ సైట్ (ఆన్లైన్) నందు తేది. 22.03.2025లోగా సంబంధిత సచివాలయం నందు వారి పేర్లను నమోదు చేసుకొని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి ఆయనకోరారు

# ప్రభుత్వ స్థలాలు ఆక్రమించితే క్రిమినల్ కేసులు నమోదు

## తహశీల్దారు శివరాం రెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ ప్రభుత్వ స్థలాలు ఎవరు ఆక్రమించిన చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తాసిల్దార్ శివరాం రెడ్డి తెలిపారు మంగళవారం మండల పరిధిలోని ఎర్రబల్లి కొత్తపల్లి ఎస్సీ కాలనీలోని ఇళ్లస్థలాలు సర్పంచ్ ప్రతాప్ రెడ్డి ఓబుల్ రెడ్డి ఆక్రమించారని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో ఆయన అక్కడికి వెళ్లి ఆ స్థలాన్ని పరిశీలించరు ఎస్సీల స్థలాన్ని ఆక్రమించడం దుర్మార్గమని తమకు న్యాయం చేయాలంటూ ఎస్సీ కాలనీవాసులు తాసిల్దారును వేడుకున్నారు అక్కడే గతంలో వారికి ఇచ్చిన ఇంటి పట్టాలను తాసిల్దార్కు చూపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తాసిల్దార్తో మాట్లాడుతూ ఇక్కడ స్థలం ఆక్రమించిన అతనికి దాదాపు వందల ఎకరాల భూమి ఉందని అది చాలదన్నట్లు ఎస్సీల స్థలాలను కూడా ఆక్రమించుకోవడం దుర్మార్గమన్నారు. ఈ విషయమై ఎమ్మార్వో శివరామిరెడ్డిని వివరణ కోరగా కొత్తపల్లి ఎస్సీ కాలనీ వద్ద వెళ్లి పరిశీలించానని ఇరువైపుల వ్యక్తుల నుండి ఎవరి దగ్గర ఏ పత్రాలు ఉన్నాయో తీసుకురావాలని చెప్పామన్నారు రెండు పరిశీలించి ఎవరి వైపు న్యాయం ఉంటే వారికి న్యాయం చేసి ఆక్రమణకు గురి అయినట్లు తెలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్కడే కాకుండా మండలం మొత్తం మీద కూడా ఎవరైనా భూ ఆక్రమణలకు ఎటువంటి ఆధారాలు లేకుండా దిగితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయనితెలిపారు. కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ దళితులు పాల్గొన్నారు.

# కులవృత్తుల వారి అభ్యున్నతికే ఆదర2 పథకం

ముద్దనూరు మేజర్ న్యూస్: కుల వృత్తుల వారి అభ్యున్నతికే ఆదరణ పథకం ఉందని ముద్దనూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి తెలిపారు. వెనుకబడిన తరగతులకు చెందిన కుల వృత్తుల వారికి 2024-25 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ఆదరణ పథకం కింద పనిముట్లను అందజేయనుందని ఎంపీడీవో ముకుంద రెడ్డి ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు. నాయి బ్రాహ్మణ, హెయిర్ డ్రెస్సింగ్, మ్యూజికల్స్, బాస్కెట్లు, బ్లాక్ స్మిత్, కార్పెంటర్, చేపలు పట్టు వారు, జనరల్ పవర్ టూల్స్, స్వర్ణకారులు, కుమ్మరి, పాల వ్యాపారులు, రజకులు, శిల్పులు, టైలరింగ్, చేనేత, వడ్రంగి, రాతిచెక్కడం వంటి సాంప్రదాయ వృత్తులలో నిమగ్నమైన వ్యక్తులకు, స్థిరమైన ఆదాయాన్ని మెరుగుపరచుటకు పనిముట్లను అందించడం జరుగుతుందన్నారు. ముద్ద నూరు మండలంలోని ఆయా కుల వృత్తుల వారికి ఈ నెల 19వ తేదీ బుధవారం సాయంత్రం 3 గంటలకు మండల ప్రజా పరిషత్ సభా భవనంలో సమావేశము నిర్వహించడం జరుగుతుందన్నారు. సద్వినియోగించుకోవాలని కోరారు.




# మత్తు పదార్థాలకు దూరంగా మెలగాలి

## ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి

వేంపల్లె మేజర్ న్యూస్: భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల నుంచి యువత దూరంగా మెలుగాలని ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె. దీప్తి అన్నారు. మంగళవారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో సే నో టూ డ్రగ్స్ పై అవగాహన ర్యాలీతో పాటు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి యువత అనేక ఒత్తిడిలకు గురవుతున్నారని, వీరిలో మానసిక స్థిరత్వాన్ని పెంపోదించేందుకు, మత్తు పదార్థాల వాడకాన్ని తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు అవసరమన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణిలు డా.రత్నకుమారి, సుస్మీత మాట్లాడుతూ అడిక్షన్ కిల్స్-అవర్నేష్ హీల్స్ అంశంపై అవగాహన, వ్యాసరచన పోటీలు నిర్వహిం చినట్లు తెలిపారు. సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మత్తు పదార్థాలను పూర్తిగా నిరోధించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. యువతలో దీనిపై అవగాహన పెంచి, వీరి భవిష్యత్తును వెలుగులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమన్నారు. అవగాహన కార్యక్రమం నిర్వహించడం పట్ల డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవి కుమార్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.

# కార్డుదారులు ఈకేవైసి చేయించుకోవాలి



వేంపల్లె మేజర్ న్యూస్:రేషన్ కార్డు దారులు అందరూ ఆయా డీలర్ల వద్ద ఈకేవైసి చేయించుకోవాలని తహశీల్దార్ హరినాథ్ రెడ్డి చెప్పారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో డీలర్లుతో సమావేశం అయ్యారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈకేవైసిని డీలర్లు పూర్తి చేయాలని కోరారు. గతంలో ఈకేవైసిని కొంత మంది మాత్రమే చేసుకున్నారని తెలిపారు. రేషన్ కార్డుల్లో ఉన్న కుటుంబ సభ్యులు అందరూ ఈకేవైసిని చేయించుకోవాల్సి ఉందని కాబట్టి ఈకేవైసిని చేయించుకొని వారందరూ ఆయా రేషన్ షాపుల వద్దకు వెళ్లి చేయించుకోవాలని కోరారు. ఈకేవైసి చేయించుకొని వారి జాబితా డీలర్ల వద్ద ఉందని చెప్పారు. గతంలో రేషన్ బియ్యం తీసుకొని వస్తున్న డీలర్ల వద్దకే వెళ్లాలని చెప్పారు. ఈకేవైసి చేయించుకోక పోతే ప్రభుత్వం అమలు చేసే పథకాలకు అర్హత ఉండదని చెప్పారు. రేషన్ బియ్యంకు వచ్చినపుడు కార్డు దారులకు ఈకేవైసి పై ప్రజలకు తెలియ జేయాల్సిన బాధ్యత డీలర్లుదే అన్నారు. సకాలంలో ఈకేవైసిని పూర్తి చేయాలని తాహసిల్దారు ఆదేశించారు.

# శిథిలమైపోతున్న అంగన్వాడీ భవనం

## ఏండ్లు గడుస్తున్నా నిర్మాణానికి నోచుకోని వైనం



చెన్నూరు మేజర్ న్యూస్ : అసంపూర్తిగా నిలిచిన అంగన్వాడీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని బుడ్డాయపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు. మండల పరిధిలోని బుడ్డాయపల్లి గ్రామంలో సుమారుగా 7 సంవత్సరాల క్రితం అంగన్వాడీ భవనం నిర్మాణం చేపట్టారు.నిర్మాణం పూర్తి అవుతుంది అనుకునే లోపు ఎన్నికల కోడ్ రావడంతో అది అసంపూర్తిగా నిలిచి పోయిందని అప్పటినుండి భవనాన్ని పూర్తి చేయాలని పలుమార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించుకున్నా ప్రయోజనం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఇంతవరకు ఎవ్వరూ దీనిని పట్టించుకొన్న దాఖలాలు కూడా లేవని గ్రామస్తులు వాపోతున్నారు. బుడ్డాయపల్లి గ్రామంలో అంగన్వాడీ భవనం లేకపోవడంతో ఒక అద్దె ఇంటిలో అంగన్వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారన్నారు. నిలిచిపోయిన భవనంలో కంప చెట్లు,పిచ్చి మొక్కలు పెరిగి విష పురుగులకు నిలయంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు వచ్చి భవనాన్ని చూసి వెళుతున్నారే తప్ప ఇంతవరకు ఎటువంటి నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకోలేదన్నారు.సగంలో నిలిచిపోయిన భవనం తిరిగి నిర్మాణం చేపట్టకపోతే శిథిలావస్థకు చేరుకుని పాడయ్యే పరిస్థితి నెలకుంటుందని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి భవనాన్ని పరిశీలించి నిర్మాణానికి చర్యలు చేపట్టి పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యంపై సదస్సు




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఎస్ కే ఆర్, ఎస్ కే ఆర్ మహిళా డిగ్రీ కళాశాల, కడప నందు డిపార్ట్మెంట్ ఆఫ్ బాటని మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు హెల్త్ ఈజ్ వెల్త్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మొదట ప్రిన్సిపల్ సలీం భాష గారు మాట్లాడుతూ ఆరోగ్యం చాలా అవసరమని తద్వారాన్ని మీరు మంచి విద్యను పొందుతారని తెలియజేశారు అనంతరం బోటనీ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత కాలంలో సన్నబడటానికి ఆహారం తీసుకోకుండా ఉపవాసాలు ఉంటున్నారని ఇది క్రమ రహితంగా ఉండటం వల్ల సన్నబడటం అటు నుంచి అనారోగ్యాలకు గురవుతున్నారని కాబట్టి సరైన పద్ధతిలో ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు అనంతరం వెల్నేస్ సెంటర్ ఆర్ బాలాజీ గారు మాట్లాడుతూ మీరు తీసుకునే ఆహారంలో ప్రోటీన్స్ కార్బోహైడ్రేట్స్ ఫాట్స్ సరైన పాలల్లో ఉండాలని అవి కార్బోహైడ్రేట్స్ 40% ప్రోటీన్స్ 30% మంచి ఫ్యాట్స్ 30% ఉండాలని సరైన ఆహారం తీసుకున్నప్పుడే మంచి ఆరోగ్యం ఉంటుందని ప్రతిరోజు వారి బరువును బట్టి ప్రతి 20 కేజీలకు ఒక లీటర్ నీరు తాగాలని ప్రతి కేజీకి 1.5 గ్రాముల ప్రోటీన్ తీసుకోవాలని తెలియజేశారు ప్రస్తుతం కేరళ గవర్నమెంట్ స్కూల్ లలో వాటర్ బెల్స్ ను ప్రవేశపెట్టి పిల్లలలో రెగ్యులర్గా నీటిని తాగే విధంగా ఏర్పరచారని తెలియజేశారు నీరు తాగే విధానం కూడా క్రమ పద్ధతిలో ఉండాలని తెలియజేశారు నీరు తాగడం అంటే ఒకేసారి ఒక లీటరు అర లీటరు తాగకూడదని ఒక లీటరు నీటిని కొద్ది కొద్దిగా 10 -12 సార్లుగా తాగాలని తెలిపారు. ఆహారంలో ప్రోటీన్స్ లేకపోతే కండర నిర్మాణం జరగదని నీరును సరిగా తీసుకోకపోతే అనారోగ్యం పాలవుతారని తెలిపారు అదేవిధంగా సమతుల్య ఆహారంలో విటమిన్లు, మినరల్స్ వెజిటబుల్ సలాడ్ కచ్చితంగా ఉండాలని తెలిపారు ప్రతి వ్యక్తి రాత్రి 10:00 లోపు నిద్రించాలని తెలిపారు నిద్రించడానికి అవసరమైన మెల్లటోనిన్ అనే హార్మోన్ సరియైన నిద్రకు ఉపయోగపడుతుందని సరైన సమయంలో నిద్ర పోకపోతే ఈ హార్మోన్ విడుదల కాక నిద్ర పట్టదని వివరించారు చివరగా సమతుల్య ఆహారం తీసుకొని తమ యొక్క ఆరోగ్యాన్ని చక్కగా కాపాడుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాగరత్నమ్మ అనురాధ నాగ ముని రెడ్డి గారు మరియు వెల్నెస్ సెంటర్ కు సంబంధించి గురు శేఖర్ లక్ష్మీ గార్లు పాల్గొన్నారు

## క్లాప్ బండ్ల డ్రైవర్లకు రూ. 26 వేల వేతనం ఇవ్వాలి




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ జిల్లావ్యాప్తంగా క్లాప్ బండ్ల డ్రైవర్స్ కు వారికి మినిమం 26వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు మనోహర్ జిల్లా కోశాధికారి ఎస్ గోపి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు ,జమ్మలమడుగు కడప ప్రాంతాల్లో రెడ్డి , పావని ఏజెన్సీ ద్వారా నడిచేవని గుర్తు చేశారు .సరిగా జీతాలు ఇవ్వని బండ్లను పొద్దుటూరులో మున్సిపాలిటీ వారు నిర్వహించే వారన్నారు. రెడ్డి బండ్లను కార్పోరేషన్ వారు నిర్వహించారన్నారు కొన్ని బండ్లు సాయి పావని ద్వారా నడుపుతున్నారని తెలిపారు. వీరందరికీ 26000 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటిమీద లేబర్ కోర్టులో నడుస్తున్నదని తెలిపారు. కనుక ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు జిల్లా అధికారులు క్లాప్ డ్రైవర్లకు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు



## ఖరీఫ్ యాక్షన్ ప్రణాళికపై శిక్షణ

పులివెందుల మేజర్ న్యూస్:- పులివెందుల ఐ జి జి ఏ ఏ ల్,లో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఖరీఫ్ యాక్షన్ ప్లానింగ్ పై సిబ్బంది కి జిల్లా అధికారులు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ లో పి మ్ డి స్,మెట్ట భూములలో వర్షం రాక ముందే విత్తనాలు వేయడం కోసం విత్తన గుళికలు తయారు చేసే విధానంగురించి తెలియ జేయడం , లోకల్ రైతులు దగ్గర ఉన్న విత్తనాలు ను సీడ్ కిట్స్ తయారీ విధానం , మోడల్స్ వినూత్న పద్ధతి గురించి తెలియజేయడం జరిగింది , రైతు వారీగా ప్రణాళిక పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ ట్రైనింగ్ కి రాష్ట్ర స్థాయి అధికారి సురేష్ టీ ల్, రమేష్ మరియు డీపీఎం, ప్రవీణ్ కుమార్, ఆడిసనల్ డీపీఎం, వసంత కుమారి మరియు న్ ఫ్ ఏ లు, మ్ టీ, ఇంటర్నల్ కమిటీ రిసోర్స్ పర్సన్స పాల్గొన్నారు.

# కనీస పింఛన్ రూ.9000 ఇవ్వకపోతే పిఎఫ్ ఆఫీస్ ముట్టడిస్తాం

## కడప పిఎఫ్ ఆఫీస్ ఎదుట ధర్నాలో పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి డిమాండ్

కడప సిటీ మేజర్ న్యూస్ పెన్షనర్ల సమస్యలపై గతంలో బిజెపి ప్రభుత్వం వేసిన హై పవర్ కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయాలని, కనీస పింఛన్ రూ. 9000 ఇవ్వాలని మంగళవారం పెన్షనర్స్ అసోసియేషన్ కేంద్ర కమిటీ పిలుపుమేరకు కడప పిఎఫ్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. పెన్షనర్స్ అసోసియేషన్ కడప జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇపీఎస్ పెన్షనర్లకు పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆయన తెలిపారు. పెన్షనర్స్ సమస్యలపై ఢిల్లీలో గత నెలలో జంతర్ మంతర్ దగ్గర మూడు రోజులపాటు ధర్నా నిర్వహించిన సందర్భంలో కేంద్ర మంత్రి దృష్టికి సమస్యలను తీసుకుపోయామని త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని కానీ ఇంతవరకు సమస్యలను ఏమాత్రం పరిష్కరించలేదని ఆయన అన్నారు. ఇవాళ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి అన్ని వర్గాల ప్రజలపై భారాలు మోపుతున్నారని నిత్యాసర వస్తువులు ధరలు మొదలుకొని గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో ఈపీఎస్ పెన్షనర్స్ కు వెయ్యి రూపాయలు పెన్షన్ ఇస్తే ఏ రకంగా బతుకుతారని, ధరలు పెంచిన ప్రభుత్వం పెన్షన్ పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆరు నెలలకు ఒకసారి డి ఎ చెల్లించాలని, కనీస పెన్షన్ రూ. 9000 ఇవ్వాలని, పెన్షనర్ దారులకు ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని ఈఎస్ఐ ద్వారా వైద్య సౌకర్యం కల్పించాలని,



పెన్షనర్స్ సమస్యలపై గతంలో హై పవర్ కమిటీ వేశారని దానిని బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెన్షనర్స్ సమస్యలపై రానున్న రోజుల్లో ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాలో పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు సాంబశివారెడ్డి హరిచంద్రారెడ్డి బ్రహ్మం కులాయప్ప నారాయణరెడ్డి కృష్ణారెడ్డి బాలబాయన్న వెంకటేశ్వర్లు శివారెడ్డి పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు

## ఎంపీడీవో జ్యోతి



కమలాపురం మేజర్ న్యూస్ వేసవికాలం దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాలలో నీటి కొరత లేకుండా అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని ఎంపీడీవో జ్యోతి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని దేవరాజు పల్లి గ్రామంలో ఆమె పర్యటించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం వచ్చిందని నీటి ఎదుటి ఎక్కువగా ఉంటుందని ఆ సమస్య తీర్చేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు ప్రతి గ్రామానికి మంచినీరు అందించేందుకు అధికారుల సహకారంతో అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. శానిటేషన్‌లో భాగంగా దేవరాజు పల్లి నందు వాటర్ ట్యాంక్ దగ్గర శుభ్రం చేపించమన్నారు, ఇక్కడ చెత్త వేయకూడదని, వేసినచో ?2,000 జరిమానా విధించబడునని తెలిపే ప్లాస్టర్ అతికించామనారు ప్రతి ఇంటి ముందు చెత్త సేకరణ చేపట్టి, చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్న ఉపాధి కూలీలతో మాట్లాడి మస్టర్ వెరిఫికేషన్ చేశామని తెలిపారు. వేసవి కాలంలో నీటి సమస్య తలెత్తకుండా అన్ని గ్రామాలలో త్రాగు నీటి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలోఈవోపీఆర్డి, కెజియ, ఆర్డబ్ల్యూఎస్, రాజేష్ , సర్పంచ్ నీలం వెంకట లక్ష్మమ్మ, ఏపీవో పార్థసారధి, పంచాయతీ కార్యదర్శి గంగాధర్ ,సచివాలయం సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్, శిరీష, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ వెల్ఫేర్‌కు ఫార్మసీ మందుల సరఫరాకు సీల్డ్ టెండర్ల ఆహ్వానం

### ఎస్పీ అశోక్ కుమార్

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్

పోలీసు సంక్షేమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నగరంలోని పోలీస్ వెల్ఫేర్ ఫార్మసీకి కావలసిన మందు లను సరఫరా చేసేందుకు అవగాహనా ఒప్పందం చేసుకునేందుకు సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ నెల 1 వ తేదీ నుండి 2025 మార్చి నెల 31 వరకు మందుల సరఫరాకు అవగాహన ఒప్పందం కొరకు ఆసక్తి కలిగిన మెడికల్ ఏజెన్సీస్ నిర్వాహకులు పాల్గొనవచ్చని ఎస్.పి తెలిపారు. ఈనెల 19 ఉదయం 10 గంటల నుండి ఈ నెల 25 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నగరంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్ లో తమ సీల్డ్ టెండర్లను దాఖలు చేయవచ్చని ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు.

## డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



### తెలంగాణ నదులు

| నది | జన్మస్థలం | పొడవు |
|---|---|---|
| గోదావరి | తెలంగాణలో ప్రవేశం-నిజామాబాద్ జిల్లా రేంజల్ మండలం కందకుర్తి వద్ద | 560 కి.మీ. |
| మంజీరా | మహారాష్ట్రలోని బాల్‌ఘాట్ కొండలలోని జామ్‌ఖేడ్ కొండలు | 724 కి.మీ. |
| ప్రాణహిత | వార్ధా, పెన్ గంగా, వెన్ గంగా అనే 3 నదుల కలయిక (తెలంగాణలో 113 కి.మీ.) | మొత్తం 721 కి.మీ. |
| శబరి | ఒడిసాలోని తూర్పు కనుమలలోని సింకారం కొండలు | 418 కి.మీ. |
| ఇంద్రావతి | ఒడిసాలోని తూర్పు కనుమలలోని దండకారణ్యం ప్రాంతంలో గల కలహండి | 535 కి.మీ. |
| మానేరు | రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల కొండలు | 128 కి.మీ. |
| హరిద్ర | సంగారెడ్డి | |
| కడెం | బోధ్ తాలూకాలోని బోతాయి గ్రామం వద్ద | |
| కృష్ణా | తెలంగాణలో ప్రవేశం నారాయణపేట జిల్లాలోని తంగడి వద్ద | |
| భీమా | పశ్చిమ కనుమలలోని (మహారాష్ట్ర) భీమ శంకర గుట్టలు | 861 కి.మీ. |
| కాగ్నా | వికారాబాద్‌లోని అనంతగిరి కొండలు | |
| మున్నేరు | మహబూబాబాద్ | 192 కి.మీ. |
| డిండి | మహబూబ్ నగర్‌లోని షాబాద్ గుట్టలు | 153 కి.మీ. |
| పాలేరు (పల్లేరు) | జనగాంలోని చాణపురం | 144 కి.మీ. |



పాదం సుధాకర్ ఫ్యాకల్టీ, హైదరాబాద్.

## అగ్నివీర్ ఉద్యోగాలు

ఇండియన్ ఆర్మీలో అగ్నివీర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడింది. ఈ ఉద్యోగాల భర్తీకి ముందుగా ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తారు. దీనిలో అర్హత సాధించిన వారికి ఫిజికల్ టెస్టు ఉంటుంది. దీనిని ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, విశాఖపట్నంలలో తెలంగాణాలో సికింద్రాబాదులో నిర్వహిస్తారు.



**ఖాళీల వివరాలు**

ఈ నోటిఫికేషన్ ద్వారా సుమారు 25,000 ఖాళీలు భర్తీ చేస్తారు. అందులో అగ్నివీర్ (General Duty), అగ్నివీర్ Tradesman, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్, స్టోర్ కీపర్ విభాగాలున్నాయి.

**వయో పరిమితి**

కనిష్ఠ వయస్సు: 17.5 సంవత్సరాలు

గరిష్ఠ వయస్సు: 21 సంవత్సరాలు

SC/ST అభ్యర్థులకు: 5 సంవత్సరాలు, OBC అభ్యర్థులకు: 3 సంవత్సరాలు గరిష్ఠ వయస్సులో సడలింపు ఉంటుంది.

**విద్యార్హతలు**

అగ్నివీర్ ఉద్యోగాలకు కనీస అర్హత 10వ తరగతి ఉత్తీర్ణత. క్లర్క్, స్టోర్ కీపర్ పోస్టులకు 12వ తరగతి అర్హత ఉండాలి. నిర్దిష్ట ఫిజికల్ స్టాండర్డ్స్ ఉండాలి.

**జీతం వివరాలు**

ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 30,000/- పైగా జీతం లభిస్తుంది.

**దరఖాస్తు రుసుం** రూ. 250/-

**ముఖ్యమైన తేదీలు**

దరఖాస్తు ప్రారంభం: మార్చి 12, 2025

దరఖాస్తు ముగింపు: ఏప్రిల్ 10, 2025

పరీక్ష తేదీ: తరువాత ప్రకటిస్తారు

**ఎంపిక విధానం**

ఈ ఉద్యోగాల ఎంపిక విధానం రాత పరీక్ష , ఫిజికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ (క్లర్క్ పోస్టులకు మాత్రమే), డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ స్టేజెస్‌లో జరుగుతుంది.

ఇతర వివరాలకు అధికారిక వెబ్‌సైట్ https://joinindianarmy.nic.in చూడండి.

# వాలంటీర్ వ్యవస్థపై మంత్రి చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి..!

## కూటమి ప్రభుత్వంలో గ్రామ, వార్డు వాలంటీర్స్ వ్యవస్థను కొనసాగించాలి



బద్వేల్ మేజర్ న్యూస్. అసెంబ్లీలో వాలంటీర్ వ్యవస్థపై మంత్రిచేసిన. వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి అనిఏపీ గ్రామ వార్డు వాలంటీర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంస్థ నాయకులు డిమాండ్ చేశారు. 18వ తేది గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్ల వ్యవస్థను పునరుద్ధరించాలని, వాలంటీర్స్ వ్యవస్థపై అసెంబ్లీలో సాంఘిక సంక్షేమం, సచివాలయం, వార్డు వాలంటీర్స్ వ్యవస్థలు శాఖ పై మంత్రివల్ డోల బాల వీరాంజనేయ స్వామి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏపీ గ్రామ వార్డు వాలంటీర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నీ మంగళవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏపీ గ్రామ వార్డు వాలంటీర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంభంపాటి వెంకట్, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబులు సంయుక్తంగా మాట్లాడుతూ ఎన్ని కల ముందు టిడిపి కూటమి ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని ఐదు వేలు ఇస్తున్న గౌరవ వేతనాన్ని పది వేలు చెల్లిస్తామని ప్రతిపక్ష నేతగా ఉన్నచంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చా రని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి పది నెలలు గడుస్తున్న వాలంటీర్ల వ్యవస్థను పట్ల సరైన నిర్ణయం తీసుకోకపోవడం శోచనీయమని, అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వాలంటీర్ల వ్యవస్థను పునరుద్ధరిస్తారని ఆశతో ఎదురు చేసిన వాలంటీర్లను నిరాశ పరుస్తూ సాంఘిక సంక్షేమం, సచివాలయం, వార్డు వాలంటీర్స్ వ్యవస్థ లో మంత్రివర్యులు డోల బాల వీరాంజనేయ స్వామి గత ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించాలని ఉత్తర్వులు ఇవ్వలేదని, వాలంటీర్స్ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విధుల్లో లేరని విధుల్లో ఉండి ఉంటే మా ప్రభుత్వం ఆలోచన చేసేదని చెప్పడం సరైనది కాదని ఆ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెండులక్షల అరవై వేల మంది విద్యావంతు లైన యువత యువకులు వాలంటీర్లుగా తమ సేవలను గత ఐదేళ్లలో విధులలో కొనసాగరని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం టిడిపి కూటమి ప్రభుత్వం వాలంటీర్స్ వ్యవస్థ పునరుద్ధరణ పై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లను వీధుల్లోకి నెట్టి నిరుద్యోగుల ఉసురు తగిలేలా చేసుకోవద్దని, తక్షణమే వాలంటీర్ల వ్యవస్థపై తగు నిర్ణయం తీసుకోవాలని లేనిపక్షంలో రానున్న కాలంలో గ్రామ వార్డు వాలంటీర్ అందర్నీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, ఏపీ గ్రామ, వార్డు వాలంటీర్స్ యూనియన్ పట్టణ నాయకులు షేక్ షంషుద్దీన్‌లు పాల్గొన్నారు.

# గృహ లబ్ధిదారులు అదనపు సాయం కోసం దరఖాస్తు చేసుకోండి

## ఎంపిడిఓ, హౌసింగ్ ఏఈ



చెన్నూరు మేజర్ న్యూస్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద సొంత ఇంటి నిర్మాణం చేసుకొని పలు కారణాల వల్ల గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోలేని ఎస్సీ,ఎస్టి,బీసి లబ్ధిదారులకు వారి గృహాలను పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయం కోసం లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు,గృహ నిర్మాణ శాఖ ఏఈ మినీల్ తెలిపారు.మండల వ్యాప్తంగా బీసీ లబ్దిదారులు 18,యస్ సి లబ్ధిదారులు 31 మంది ఉన్నారని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయంలో భాగంగా బీసీ,ఎస్సీలకు 50 వేల రూపాయలు,ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన లబ్దిదారులకు 75 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలియజేశారు.అసంపూర్తిగా ఉన్న లబ్దిదారులు ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయం కోసం గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లేదా హౌసింగ్ శాఖ అధికారులను సంప్రదించాలని ఎంపీడీవో,హౌసింగ్ ఏఈ తెలిపారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి : డివైఎఫ్ఐ, యువ ఎస్‌సిటి

జమ్మలమడుగు మేజర్ న్యూస్: మార్చి 23న ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 21న శుక్రవారం నాడు జమ్మలమడుగు లోని ప్రభుత్వ ఆసుపత్రి నందు మెగా రక్తదానం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. మంగళవారం రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రఫిక్ పాషా కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంటు రఫిక్ పాషా మాట్లాడుతూ డివైఎఫ్ఐ వారు ప్రముఖుల జయంతులు,వర్ధంతులను పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు.ప్రతి ఒక్కరూ ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయస్సులోనే ఉరికంబాన్ని ముద్దాడిన వీరులు భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ లు అన్నారు. వీరి త్యాగాల స్ఫూర్తితో యువత బాటలు వేయాలని కోరారు. అందులో భాగంగా త్యాగదనుల వర్ధంతిలా సందర్భంగా శుక్రవారం నాడు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని రక్తమందట



ఎంతోమంది ప్రాణాపాయ స్థితిలో ప్రాణాల పోగొట్టుకున్నారు అన్నారు. అటువంటి వాళ్లకు రక్త దానం చేయడం వల్ల ఎంతోమందికి ప్రాణదాతలుగా నిలిచే అవకాశం ఉందన్నారు. కావున మెగా రక్తదాన శిబిరంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈవో సురేంద్ర డివైఎఫ్ఐ నాయకులు జగన్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

# 24న శ్రీ గోవిందమాంబ ఆరాధన మహోత్సవము

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం నందు త్రికాలజ్ఞాని భూత భవిష్యత్తు వర్తమాన కాల జ్ఞానాన్ని రచించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ధర్మ పత్ని గోవిందమాంబ ఆరాధన మహోత్సవాలు అత్యంత వైభవంగా జరనున్నట్లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై పలు పూజా కార్యక్రమాలు అన్నదానం సాయంత్రం పలు సాంస్కృతి



కార్యక్రమాలు భజనలు రాత్రికి గ్రామోత్సవం ఉంటాయని ప్రతి ఒక్కరు ఈ ఉత్సవాలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

# కూటమి నేతల చిత్రపటాలకు పాలభిషేకం



జమ్మలమడుగు మేజర్ న్యూస్ :సోమవారం రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశంలో మాదిగల చిరకాల వాంచ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా యస్సి,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో జమ్మలమడుగు పట్టణం యస్సి కాలనిలో కూటమి నాయకులైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యస్సి వర్గీకరణపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్రం యూనిట్‌గా యస్సి-ఏ రెల్లి కులానికి 1%, యస్సి-బి మాదిగ కులానికి 6.5% మరియు యస్సి-సి మాల కులానికి 7.5% రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతూ మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో యం.ఆర్.పి.యస్ సీనియర్ నాయకులు కారపాకుల రాజ శేఖర్,బాలస్వామి, పార్వతి, బాలమేరి, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ భారాలపై చిత్తశుద్ధితో వ్యవహరించాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విజయ జ్యోతి

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ విద్యుత్ భారాలపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఏ.పీ. ట్రాన్స్ కోకు 2014-19 కాలానికి సంబంధించి రూ.1050 కోట్లకు పైగా మిగులు వచ్చింది.. ఆ మేరకు ట్రూ డౌన్ ద్వారా వినియోగదారులకు చార్జీలు తగ్గించబోతున్నట్లు మీడియాలో కథనాలు వచ్చాయి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు తగ్గించకపోగా రూ.15,485 కోట్లు అదనంగా సర్దుబాటు చార్జీల భారాన్ని ప్రజలపై వేసిందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి, విద్యుత్ భారం తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ జ్యోతి విమర్శించారు. ముడిచేమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దాని ప్రయోజనాలు ప్రజలకు చేర వేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు కేంద్ర ప్రభుత్వం త్వరలో అమల్లోకి తీసుకురానున్న లోక్సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై మాట్లాడుతూ కేంద్రం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తుందన్నారు. దేశ వనరులు, పాలనలో అన్ని రాష్ట్రాలకు సమన్యాయం ఉండాలని స్పష్టం చేశారు.. సామాజిక సమానత్వం కోసం అందరు కలిసికట్టుగా పోరాడాలని విజయజ్యోతి పిలుపు




నిచ్చారు. పెస్‌మీట్‌లో నగర అధ్యక్షు డు అఫ్జలాన్, కడప అసెంబ్లీ సమన్వయకర్త బండి జకరయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి అలీఖాన్, చిన్నకుల్లాయప్ప, అశోక్రెడ్డి, రహమ తుల్లాఖాన్, సయ్యద్ గౌస్ పీర్, రఫీక్‌ఖాన్, సిరాజుద్దీన్, పీడీ సంజయ్కాంత, గౌరీదేవి, షేక్ నీలం పాల్గొన్నారు.

**కడప నగరం కార్పొరేషన్ ఎన్నికల ముందస్తు జాగ్రత్తలపై సమీక్ష సమావేశం**

ఎన్.డి.విజయ జ్యోతి అధ్యక్షతన కడప డీసీసీ కార్యాలయంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు లిటీ.కే. అఫ్జల్ ఖాన్, కడప అసెంబ్లీ సమన్వయకర్త లిలిబండి జకరయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి లిలిఅలీ ఖాన్‌లి, మైనారిటీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగర పాలక సంస్థ ఎన్నికల సన్నద్ధత, పార్టీ బలోపేతం ముందస్తు కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించబడింది. కాంగ్రెస్ పార్టీ విజయ పరంపరను కొనసాగించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# టిడిపి ఫ్లోర్ లీడర్ సునీత దాతృతం..!

### మరణించిన కుటుంబానికి రూ. 5000లు ఆర్థిక సహాయం - నిరంతరం కొనసాగిస్తానని హామీ

బద్వేల్ మేజర్ న్యూస్ బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డు పరిధి లోని ఎర్రబల్లె సుబ్బరాయుడు అనే వ్యక్తి అకాల మరణం చెందిన విషయం తెలుసు కున్న వెంటనే కౌన్సిలర్ మిత్తి కాయల సునీత టిడిపి నాయకుడు మిత్తికాయల రమణ మృతదేహాన్ని సందర్శించి ఆయన ఎలా మరణించాడని కుటుంబ సభ్యులు అడిగితెలుసుకున్నారు. అనంతరం మరణిం చిన కుటుంబ సభ్యులకు తమ వంతు సహా యంగా 5000 రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. 33వార్డ్ కౌన్సిలర్ సునీత టిడిపి సీనియర్ నాయకుడు రమణ మాట్లాడుతూ తమ వార్డు పరిధిలో ని



బంకపాలెం. ఎగువపాలెం. దిగువ పాలెం లోని దళితులు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి పార్టీ అధిష్టానం మేరకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ నియోజకవర్గ సమన్వయ కర్త రితీష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు. 33వ పరిధిలో ఉండే ఎస్సీ కుటుం బములో ఎవరైనా అకాల మరణం చెందితే తమ వంతు బాధ్యతగా ఆ కుటుంబానికి దహన సంస్కరణల కోసం5000 రూపా యలు ఆ కుటుంబానికి అందజేయడం జరుగుతుందని 33వ వార్డు కౌన్సిలర్, తెలుగు దేశం పార్టీ ఫ్లోర్ లీడర్ మిత్తి కాయల సునీత యాదవ్, మిత్తికాయల రమణ యాదవ్ సందర్భంగా తెలిపారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఓదార్చే ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు మరియు వార్డులను ప్రజలు పాల్గొన్నారు.

# మద్దతు ధరతో శనగ, మినుముల కొనుగోలు

కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ జిల్లాలో పండించిన శెనగ, మినుముల ను రైతుల నుండి మద్దతు ధరతో రాష్ట్ర ప్రభుత్వం ఏపి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతోందని.. జిల్లా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జేసీ అదితిసింగ్ మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నాఫెడ్/ఎన్సిసిఎఫ్ వారి అధ్వర్యంలో ఏపి మార్కెఫెడ్ వైఎస్ఆర్ జిల్లాలో శెనగ , మినుములు పండించిన, ఈ క్రాఫ్ చేయించుకున్న రైతుల నుండి ప్రభుత్వం శెనగ ఒక క్వింటాల్ రూ.5650లు మిను ములు ఒక క్వింటాల్ రూ.7400లు మద్దతు ధరపై కొనుగోలు చేయటుకు అనుమతి ఇచ్చిందన్నారు. కావున 11.03.2025 నుండి శెనగలు, మినుములు రిజిస్ట్రేషన్ అనుమతులు ఇవ్వడం జరిగినదని, రైతులు ఇంకా ఎవరైనా తమ పేర్లను నమోదు చేయించుకొననియెడల, రైతు సేవ కేంద్రంలో పేర్లను నమోదు చేయించు కోవలసిందిగా తెలియచేస్తున్నామన్నారు. జిల్లాలో 8 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగినది 19 వతేదీ నుండి కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానుందన్నారు. కావున రైతు సోదరులు తమ పంటను ఇంటి దగ్గరే శుభ్రం చేసుకొని కొనుగోలు కేంద్రాలకు తేవలసిందిగా కోరదమైన దని.. ఆమె తెలిపారు. కేవలం ఈ క్రాఫ్ నందు నమోదు నమోదు చేసుకొన్న రైతుల నుండి మాత్రమే కొనుగోలు చేస్తాము మరియు తేమశాతం 12 శాతం లోపల ఉండెలా చూసుకోవాలన్నారు. రైతులు వారి పంటను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసు కోవాలి ఈ అవకాశమును జిల్లాలో శెనగ, మినుములు పంట పండించిన ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నా మన్నారు. మరిన్ని వివరాలకు ఎం. పరిమళ జ్యోతి, జిల్లా అధికారి ఏపీ మార్క్ ఫెడ్ కార్యాలయంలో గానీ, కంట్రోల్ రూమ్-7095621491కు కాల్ చేసి సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# వైయస్సార్ జిల్లాను వైయస్సార్ కడప జిల్లాగా మార్చడం హర్షనీయం

### తెదేపా నాయకులు సోమల త్రివిక్రమ్ రెడ్డి

ఖాజీపేట, మేజర్న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, మన వైయస్సార్ జిల్లా పేరు లో కడప అనే పదాన్ని పునరుద్ధరించి జిల్లా పేరును "వైఎస్సార్ కడప" జిల్లా గా మార్పు చెయ్యాలి అని నిర్ణయం తీసుకోవటం శుభపరిణామం అని ఖాజీపేట మండలం తెలుగుదేశం పార్టీ యువనాయకులు సోమల త్రివిక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఖాజీపేట లో విలేఖర్ల సమావేశంలో త్రివిక్రమ్ రెడ్డి మాట్లాడుతూ కడప అంటే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి తొలి గడప అని శతాబ్దాల చరిత్ర కలిగిన కడప ని జిల్లా పేరు లో పునరుద్ధరణ చేసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ కి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కి, హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామనీ అలాగే శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సారథ్యంలో మైదుకూరు నియోజకవర్గం ప్రగతి పథంలో పరుగులు తీస్తోందని అందుకోసం ఎమ్మెల్యే అహర్నిశలూ కృషి చేస్తున్నారనీ ముఖ్యంగా వ్యవసాయ, విద్య, వైద్య రంగాల్లో మైదుకూరు నియోజకవర్గం దూసుకుపోతోందని తెలిపారు. పాడి పరిశ్రమ ప్రధాన జీవనాధారమైన మైదుకూరు నియోజకవర్గానికి తాగు, సాగు నీరు తెచ్చి, మైదుకూరు నియోజకవర్గాన్ని మరో కోనసీమ చేసేందుకు ఆయన పడుతున్న తపన నియోజకవర్గం ఏర్పడ్డ నాటి నుంచి మరే ఇతర ప్రజాప్రతినిధుల్లో చూడలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా చాపాడు, దువ్వూరు, మైదుకూరు, ఖాజీపేట మండలాల్లో కేసీ ఆయకట్టు కింద రెండు పంటలు పండించేందుకు రాజోలి జలాశయం నిర్మాణం కోసం ఆయన ప్రభుత్వంతో పలుదపాలుగా ఇప్పటికే చర్చించారని అన్నారు. మరోవైపు బ్రహ్మంగారి మఠం కింద ఉన్న ఆయకట్టును సస్యశ్యామలం చేసేందుకు బ్రహ్మం సాగర్ను నింపేందుకు కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా గ్రామీణ విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని జిల్లాకు ఒకటి చొప్పున ఉండే జవహర్ నవోదయ పాఠశాలను మన మైదుకూరు నియోజకవర్గానికి తెప్పించేందుకు ఆయన చూపుతున్న కృషి ఎనలేనిదన్నారు. అంతేకాకుండా వైద్య పరంగా మైదుకూరు



ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం గది, అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్, డయాలసిస్ సెంటర్ తదితర సౌకర్యాల కోసం ఆయన ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇలా ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధికి కంకణ బద్ధులై, నిబద్ధతతో పనిచేస్తూ, మైదుకూరును ప్రగతి బాటలో పయనింప చేస్తున్నారనీ ఆయనకి మనం కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఎల్లవేళలా ఆయనకి సహాయ సహకార అందదండలని అందివ్వాలని పిలుపునిచ్చారు.

# ఆధార్ క్యాంపు సెంటర్లను వినియోగించుకోండి..!

### 0.5.సంవత్సరాల చిన్నారులకి అవకాశం

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

బద్వేలు మేజర్ న్యూస్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నారుల కోసం రేపటి నుండి ఈ నెల 22 వరకు, 25 నుండి 28వ తేది వరకు సచివాలయాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తు న్నామని కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. బద్వేల్ పురపాలక సంఘంలో నిర్దేశిం చిన దిగువ సచివాలయాలలో గాంధీనగర్బిమడకలవారి పల్లిబి పూసలవాడ కోటవీధిబిబి గుంతపల్లె సచివాలయంలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఆధార్ క్యాంపులనురేపటి నుండి 22వ తేదీ వరకు 25 నుండి 28వ తేది వరకు ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నారు. మీ ఆధార్ క్యాంపులు నందు0-5 సం.రాల వయస్సు గల పిల్లలకు కొత్త ఆధార్ నమోదు, ఆధార్ తీసుకుని పదేళ్లు దాటిన వారికి బయోమెట్రిక్ అప్డేట్, అడ్రస్ మార్పులు, వయస్సు, పేరు మార్పు ఫోన్ నెంబర్ మార్పు వంటి సేవలను ఈ మొబైల్ క్యాంపులలో అందిస్తున్నారు.పట్టణ ప్రజలకు ఈఆధార్ సేవక్యాంపులు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ తెలిపారు.

# బొగ్గల బట్టీలకు నిప్పంటించిన గుర్తుతెలియని వ్యక్తులు



**లింగాల, మేజర్న్యూస్ :** లింగాల మండలంలోని దొండ్ల వాగు గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో నాగ వెంకటేష్ అనే వ్యక్తి బొగ్గుల బట్టీలు కట్టెలు బేర్చి పెట్టుకో ఉండగా మూడు రోజుల్లో బట్టీలు కాల్చుకొని బొగ్గులు సేకరించాలని ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు చుట్టుపక్కల గడ్డికి నిప్పంటించగా 5 కుప్పల బొగ్గులు బట్టిలు, అంటుకొని బూడిద అయ్యాయి. పంచాయతీ బోరు వైర్లు కాలిపోయాయి, మంటలు ఎగిసిపోవడంతో ఫైర్ ఇంజన్ రావడంతో మంటలు ఆర్పి వేశారు.వాటి నష్టం సుమారు 2,50,000 వాటిలినట్టు నాగ వెంకటేష్ తెలిపారు. బొగ్గల బట్టి దారునికీ ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

# ఫారెస్ట్ చట్టాల గురించి అవగాహన కార్యక్రమం



**పోరుమామిళ్ల, మేజర్న్యూస్ :** పోరుమామిళ్ల ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రేంజ్ అధికారి ఆధ్వర్యంలో ఫారెస్ట్ చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎర్రచందనం మరియు వన్య ప్రాణుల కేసులలో నమోదు చేయడంలో కొత్తగా అమలులోకి వచ్చిన (అమెండ్మెంట్ బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్) చట్టాలను రేంజ్ అధికారులకు మంగళవారం రాజంపేట మరియు బద్వేల్ కోర్ట్ ఏపిపి నిజాం జానీ మరియు ఉమాదేవి లు ఏ విధంగా కేసులు నమోదు చేయాలి అలాగే ఆధునిక పరిజ్ఞానంతో కేసుల పురోగతి ఎలా సాధించాలి అనే చట్టాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి రఘునాథరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు సెక్షన్ అధికారులు మరియు బీట్ అధికారులు పాల్గొన్నారు.

# 23న నెలనెలా సీమ సాహిత్యం

### 142వ సదస్సులో తిరుమల దృశ్య కావ్యం పర్యాటక విశేషాలు

**వై.వి.యు. పెండ్లిమర్రి, మేజర్న్యూస్:** సి.పి.బ్రౌన్ భాషా పరి శోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగం గా 142వ సదస్సును 23వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహి స్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వ తి పేర్కొన్నారు. ఈ 142వ సదస్సులో 'తిరుమల దృశ్యకావ్యం –పర్యాటక విశే షాలు అనే అంశంపై తిరుపతికి చెందిన పాత్రికేయులు ఎ.రాఘవ శర్మ ప్రసం గిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం యోగివేమన విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో జరుగుతుందని వైవియు పిఆర్ఓ సరిత ఓ ప్రకటనలో తెలిపారు.